పాలకోడేటి సత్యనారాయణరావు

# నిట్టూర్పు సంగీతం

ఏదో రాస్తూ తలెత్తి చూశాను-ఎదురుగా వసుధ విలబడి ఉంది. "గుడ్ మార్నింగ్ సర్" అంటూ.

నవ్వాను. జవాబుగా ఏమీ అనలేదు నేను. ఎందుకో వసుధ 'గుడ్ మార్నింగ్' అన్నపుడు జవాబు ఇవ్వాలనిపించదు. ఆమెకూడా నావద్ధతికి అలవాటు పడిందికాబట్టి ఇబ్బందేమీ లేదు.

"ఏమన్నారు డాక్టర్?" అనడిగాను నేను.

ఈసారి ఆమె నవ్వింది- "ఇంకో వారం రోజులు టైం ఉందన్నారు. వచ్చే మంగళ వారం డేట్ ఇచ్చారు"

"అయితే సోమవారం నుంచి లీవ్ పెడతారా?" అనడిగాను.

"ఈ శనివారం వరకు వచ్చి, ఆదివారం నుంచి లీవు పెడదామనుకొంటున్నాను!" అంది వసుధ.

"మంచిదమ్మా-అంటే లీవు అయ్యాక మళ్ళీ మా సెక్షనుకు వస్తారోరారో?"

"నా చేతిలో ఏముందండీ!" అని నవ్వేసింది వసుధ.

-మా ఆఫీసులో దాదాపు రెండు వందల సెక్షన్‌లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌కు ఒక సూపరింటెండెంట్, అయిదారుగురు అధికస్థాయి గుమాస్తాలు, నలుగురు దిగువస్థాయి గుమాస్తాలు, ఒక అటెండర్ ఉంటారు. ఇంత మంది ఆఫీసులో ఉంటారు కనుక ఎవరైనా నెలరోజులకు పైన సెలవు కావాలన్నా, తీసుకొన్నా, వారిని వేరే సెక్షన్‌కు పోస్ట్‌చేస్తారు. వసుధ ఇపుడు అప్లయిచేసేది మెటర్నిటీ లీవు. అంటే తొంభై రోజుల సెలవు. కనుక మళ్ళీ ఆమె మా సెక్షన్‌కు తిరిగి వచ్చే అవకాశం లేదు.

నాకు కొంచెం బాధ కలిగింది. వసుధ, పేరు తగినంత ఓపిక ఉంది ఆమెకు. ఏ పని చెప్పినా సావధానంగా విని, చాలా జాగ్రత్తగా పూర్తిచేస్తుంది. పనిపట్ల అంత ఆసక్తి ఉండే వాళ్ళు తక్కువగా ఉన్నారనిపిస్తుంది. బాగాపని చేసే వాళ్ళను వదులుకోవాలంటే బాధగానే ఉంటుంది. ఆమె స్థానాన్ని ఈవేళో రేపో కొత్తవారితో నింపుతారు. కానీ వచ్చేవాళు, నామాట, వసుధ విన్నంత జాగ్రత్తగానూ వినాలనే రూలు ఎక్కడ ఉంది?

ఏదో మామూలు సెలవయితే మళ్ళీ వసుధనే తిరిగి మా సెక్షన్‌లో పోస్ట్ చేయించుకోగలను. కానీ ఆమె తీసుకొంటున్నది మెటర్నిటీ వీవు! అది వద్దనటానికి ఏల్లేదు: ఆమె ప్రసవించి. తిరిగి వచ్చేవరకు మరొకర్ని తెచ్చుకోకుండానూ వీల్లేదు.

ఇక వీడ్కోలు ఇవ్వటమే సరైనపని.

సెక్షన్‌లో ఉండే చలపతికి చెప్పాను-శుక్రవారం నాడో, శనివారంనాడో ఓ చిన్నపార్టీ అరేంజ్ చేయమని. చలపతికి ఆఫీసుపనంటే గిట్టదుకానీ ఇలాటి 'విదేశాంగ శాఖ బాధ్యతలు' అంటే రెడీ.

నా ఆలోచనలు రకరకాలుగా ఉన్నాయి. చాల్లావరకు వసుధ చుట్టూ! మరో వారం రోజులలోగానే ఆ త్వరలో ఆమె ఓ పిల్లో పిల్లాడికో తల్లి కాబోతోంది. జీవితంలో ఆమెకు వస్తున్న ప్రమోషన్ ఇది! ఆమెకు ఆఫీసులో ప్రమోషన్ అనేది రాదు. ఈ ఉద్యోగంలో ఇదో పెద్ద అడ్డంకి. పైకి పోవాలంటే ఆ పరీక్ష ఒకటి పాసవ్వాలి. అది తేలికయిన పరీక్షకాదు. వసుధ ఆ పరీక్షకు హాజరు కాలేదు. ఉన్న ఉద్యోగం చాలు, భర్తతెచ్చే మొత్తానికి కొంతసాయంగా.... అనే ధోరణి ఆమెది కాబోలు.

నిజానికి మనదేశంలో ఒక కుటుంబానికి ఒకరికి చాలు ఉద్యోగం. అసలు ఉద్యోగం లేని వాళ్ళ కుటుంబాలకు ఉద్యోగాలు లేకుండానే ఉన్నాయి. ఉన్నవాళ్ళ ఇంట్లో తండ్రికీ, తల్లికి. కొడుకులు నలుగురికి, కోడళ్ళ నలుగురికి, కూతుళ్లు, అల్లుళ్ళు.... ఇలా ఇదో విషవలయం. ఆడవాళ్ళకు, భర్తకు ఉద్యోగం ఉంటే ఉద్యోగం ఇవ్వక్కర్లేదంటే సరి! అప్పటికిగానీ ఈ నిరుద్యోగపు సమస్య కొంతఅయినా పరిష్కారం కాదు.


కానీ మనది గణతంత్ర ప్రజాస్వామ్య మతాతీత.... ఇంకా ఏమిటేమిటో ఉన్నాయి విశేషాలు. అన్నీ కలిపితే ఆఖరికి ఇది లోకాతీత, ప్రజాతీత దేశం అవుతోంది!!

సెక్షన్‌లో ఏదో చిన్న కలవరం.

నా ఆలోచనలు తెగాయి. దేశాన్ని ఆలోచనల్లోనే అనాధగా వదిలేసి సెక్షన్‌లో బాధ్యతలు చేపట్టాను.

వసుధకు చిన్నగా ఎక్కడో నొప్పిగా ఉందిట!: ఎక్కడో ఏమిటి. ఏమిటో ఏమిటి. అవి ఖచ్చితంగా ఆ నొప్పులే అయిఉంటాయి అన్నాడు చలపతి నా చెవిలో చేరి.

వెకిలితనం ఒక్క సోమయాజులు లక్షణమే అనుకొన్నాను గానీ అది ఆఫీసులో అందరికీ వుందని తర్వాత తెలిసింది నాకు. ఒకరొకరుగా వచ్చి నాకు కంగ్రాచ్యులేషన్స్ చెప్పటం మొదలుపెట్టారు. నాలో కంపరం పెరిగింది కానీ అది బయటకు రాకుండా చిన్నగా నవ్వాను.



నవ్వొచ్చింది నాకు

వసుధ ఆస్పత్రి నుంచి వచ్చి అరగంట కాలేదు. ఆమెకు ప్రసవం రావటానికి ఇంకా వారం రోజుల టయిం ఉందని ఆడడాక్టర్ చెప్పే ఉంటుంది. ఆ సంగతి వసుధ ఇపుడే కదా చెప్పింది. అంటే ఇవి ఆనొప్పులు అయి వుండవు

వసుధ దగరకు వెళ్ళాను.

"ఏమ్మా ఎలాఉంది?" అనడిగాను

ఆమె ముఖంలో బాధను దాచుకుంటూ అంది. "పర్వాలేదండీ తగ్గిపోతోంది"

"తగ్గిపోతుంది సరే....కానీ ఇవి ఆనొప్పులా ?" అన్నాను కొంచెం ఇబ్బంది పడుతూ.

"అయివుండవండీ ! దొంగనొప్పులని...." ఆగిపోయింది వసుధ. సిగ్గుతో

నాకు బాధకలిగింది-ఏమిటో ఇది ! ఇవన్నీ మగాళ్ళకు తెలీవు. వాళ్ళ జీవితంలో ఇలాటి అనుభవాలు ఉండవు. అవి నొప్పులో, దొంగ నొప్పులో తెలిసే అవకాశములేదు తెలిసే అవకాశం లేకపోయినా తెలిసినటు మాట్లాడే వీలూ లేదు పరిస్థితి చాలక్లిష్టంగా ఉంది, అనుకొన్నాను

"నేనువెళ్ళి కొంచెం రెస్టుతీసుకొని వస్తానండీ !" అంది వసుధ.

సరే అన్నాడు. అనకముందు కొంత బాధపడ్డాను. ఒక్కోసారి నా తెలివితేటలు ఏమయిపోతాయో నాకే అర్ధంకాదు. అవసరానికి పనికిరావు. ఈ ఆఫీసులో ఆడవాళ్ళకు ప్రత్యేకంగా ఓ రెస్టురూం కట్టించారు. వాళ్ళకు 'ఇబ్బంది' ఉండే కాలంలో కొంత విశ్రాంతి తీసుకొనేందుకు. కానీ ఇక్కడ ఆడజనాభా అంతా ఏమీ తోచనప్పుడు అక్కచేరి స్వెట్టర్లు అల్లుకోవడం, సంగీత కచేరీలు చేసుకోవటం, అక్కడలేని మిగతా ఆడవాళ్ళ గురించి మాట్లాడుకోవటం, చీరల ఇన్‌స్టాల్‌మెంటుల గురించి స్టెయిన్‌లెస్ స్టీల్ సామానులగురించీ మాట్లాడుకోవటం అలవాటు చేసుకొన్నారు. అందుకే ఆరూం మా మగజనాభాలో మంచి పాపులారిటీ సంపాదించింది. అయినా నాకీ క్షణంలో అది గుర్తుకు రాకపోవటం నా తెలివి తక్కువతనం, దురదృష్టం ! వసుధ అడగక మునుపే 'వెళ్ళి రెస్టుతీసుకోమ్మా' అని ఉంటే నా పరువు నిలబడి ఉండేది !!

కానీ గడిచినదానికి వగచి ఫలమేమి ?

వసుధ వెళ్ళింది. ఆవిడ వెళ్ళిన రెండు మూడుక్షణాల తర్వాత చలపతి వచ్చాడు. "పోనీ ఆవిడకు సాయంగా ఎవరైనా పంపితేనో....?" అన్నారు.

మంచి ఊహే ! నాకు అసలు ఏమీ ఈ వేళ తట్టటం లేదేం ?

పక్క సెక్షన్‌కు వెళ్ళాను. ఆ సెక్షన్‌లో ముగ్గురున్నారు ఆడవాళ్ళు. సూపరింటెండెంట్ సరోజిని సులోచనగారి నవల చదువు కొంటోంది. ఆవిడ సెక్షన్ హెడ్. కాబట్టి ఆవిడను డిస్టర్బ్ చెయ్యటంతగదు. అరవింద ఆమూల సీట్లోకూచొని స్వెట్టర్ అల్లు కొంటోంది, పద్మ ఏదో ఫైలును ముందుపెట్టు కొని కూచుంది.

అఫీసుపని చేస్తున్న పద్మను పలికరిస్తేనే

మంచిది. ఆవిడయితే డిస్టర్బన్స్‌కు బాధ పడదు. మిగిలిన ఇ రూ పర్సనల్ పనుల్లో ఉన్నారుకనుక నేనువెళ్ళి మాట్లాడిస్తే పనిచెడి పోయిందను కొంటారు!

పద్మను వెళ్ళి పలకరించాను. పనిచెప్పాను. ఆవిడ అలాగా అన్నట్లుగా చూసింది. తర్వాత లేచింది. నెమ్మదిగా.... కొంచెం త్వరగా నడిస్తే ఒంట్లోకి అందాలు వంపులు ఎక్కడ కదిలిపోయి స్థాన భ్రంశం పొందుతాయో నన్నట్లుగా గజగమనలా, మందగమనలా నడిచింది. రిటైర్ అయ్యేలోగా ఆమె రెస్టురూం దగ్గరకుచేరే అవకాశం ఉందనిపించింది.

ఆవిడను అలా అటుపంపి నేను ఇలా సెక్షన్‌కు వచ్చాను. ఆవిడకు కొంచెం తగ్గి ఉంటుందనుకొంటూ.

పద్మ ఎలా వెళ్ళిందోకాని శరవేగంగా వెనక్కువచ్చింది.

"ఆవిడకు నెప్పులు పెరిగాయి" అంటూ

ఆమాట వినటంతోనే సరోజ నవలను పక్కన పడేసింది.

అరవింద స్వెట్టర్‌ను అవతల పెట్టింది. ఆడసైన్యం అంతా అటుకదిలింది.

ఆ దృశ్యం చూస్తోండగానే నా గుండెల్లో రాయిపడింది. కొంపదీసి వసుధ ఇక్కడే కనేస్తే....?

ఎందుకయినా మంచిదని నేనూ లేచాను మూతున్న వెల్ఫేర్ సెక్షన్ దగ్గరకువెళ్ళి వెంకట్రామయ్యకుచెప్పాను. ఓ మెటర్నిటీ డాక్టర్‌ను తెప్పించటమో, వసుధను ఆస్పత్రికి తరలించటమో చెయ్యాలని చెప్పాను వెంకట్రామయ్య వెంటనే స్టాఫ్ కారుకోసం వెదకటం ఆరంభించారు. స్టాఫ్‌కారుఎప్పుడూసిదంగానేఉంటుంది కానీ దాని డ్రైవర్ సజ్జాద్ మాత్రం ఎక్కడ ఉంటాడో అతడిని పుట్టించిన ఈశ్వర్ అల్లా తేరానామ్ ఏదోకానీ ఆయనకుకూడా తెలీదు.

వెల్ఫేర్ సెక్షన్ వెంకట్రామయ్యకు మరో సారి చెప్పి, మళ్ళీ సెక్షన్‌కు వచ్చాడు.

నాకు గుండెదడ పెరిగింది. రెస్టురూంలో వసుధ ఎలాఉందో.... వెళ్ళి చూడాలనిపించింది.

కానీ అదంతా మా కోటకు మాకు సంరక్షిత ప్రాంతము. అక్కడ ఫొటోలు తీయుటకానీ దగ్గర చేరుటకానీ నిషిద్ధము. ఏ పనైనా ఉన్నా దూరంనుంచే చేసుకొనిపోవాలి.


కానీ.... నా మనసంతా అక్కడే ఉంది.

రాజిగాడిని, పద్దుగాడిని, విశాలాక్షిని-వరసగా ముగ్గుర్ని నా భార్య ఏడాదికొకర్ని చొప్పున కంది. కానీ ఎప్పుడూ శారీరకంగాకానీ, మానసికంగాగానీ నేనెప్పుడూ ఇంత ఆత్రుత అనుభవించి ఎరగను

సెక్షన్‌లో కూర్చున్నాగానీ ఆఫీసులో ఆడివాళ్ళ అలజడి అంతా కనిపిస్తూనే ఉంది నాకు ఆ హడావిడి చూస్తోంటే నాకు గుండెల్లో ఏదో తెలీని వణుకు ఆరంభం అయింది. ఏ పనీ చెయ్యబుద్ధి వేయటం లేదు. అలా మొరోజ్‌గా ఉండిపోయాను

పది నిమిషాల తర్వాత పద్మ వచ్చింది.

ఎక్కడికి?




—ఎ వి ఎమ్



**మళ్ళీ! మళ్ళీ!!**

కొత్తగా రేడియో రిపేరింగ్ షాప్ పెట్టిన కోటేశం కస్టమర్స్‌ని ఆకర్షించడానికి దుకాణం ముందు బోర్డు ఇలా వ్రాయించాడు.

'మా షాపులో ఒక్కసారి మీ రేడియో రిపేరు చేయించుకొన్నారంటే మళ్ళీ మళ్ళీ మా షాపుకే రిపేరుకోసం రావాలనిపిస్తుంది అదే మా ప్రత్యేకత'

—కె భాస్కరరావు (పెద్దపల్లి)

పద్మకన్నా మునుపు ఆ కబురు నాకు అందనే అందింది. వసుధకు మగపిల్లాడు!

ఆఫీసులో ఇదే రికార్డు. మొదటి ప్రసవం ఇదేట!

అమ్మయ్య! అనుకొన్నాను పద్మ వచ్చి తల్లీ, పిల్లాడు కులాసా అని చెప్పగానే. వెల్ఫేర్ సెక్షన్ వెంకట్రామయ్యకు ఈసారిఫోన్ చేసి చెప్పాను. కారు హాస్పిటల్‌కు కాదు వసుధ ఇంటికి కావాలని! సంగతి విని తను, వెల్ఫేర్ ఆఫీసరు 'చూటానికి' వస్తున్నట్లు చెప్పాడు.

ఫోన్ పెట్టేసి సెక్షన్‌కు వచ్చేసరికి పక్క సెక్షన్ సూపరింటెండెంట్ సోమరాజులు వచ్చి వెకిలిగా నవ్వాడు. ఆ తర్వాత ఆ వెకిలి తనానికి మాటలతో రూపురేఖల్ని దిద్దుతూ "కంగ్రాచ్యులేషన్స్ గురూ! మగ పిల్లాడు పుట్టాడటగా!" అన్నాడు.

సెక్షన్ అంతా నవ్వింది

"అవును. వసుధకు!" అన్నాను నేను.

"నేను మాత్రం మీకని అన్నానటండీ!" అన్నాడు మళ్ళీ సోమరాజులు, సెక్షన్‌లో అందరూ మళ్ళీ నవ్వారు.

వెకిలితనం ఒక్క సోమరాజులు లక్షణమే అనుకొన్నాగానీ అది ఆఫీసులో అందరికీ ఉందని తర్వాత తెలిసింది నాకు. ఒకరొకరుగా వచ్చి నాకు కంగ్రాచ్యులేషన్స్ చెప్పటం మొదలుపెట్టారు. నాలో కంపరం పెరిగింది. కానీ అది బయటకు చెప్పకుండా, చిన్నగా నవ్వుతూ ఉండిపోయాను ఇంకేం చెయ్యాలో తెలీని పద్ధతిలో.

ఇటిక్కడ ఇలా శుభాకాంక్షలు అందుకొంటున్నా కానీ అవతల పెద అగ్నిపర్వతం



## ఇంప్రూవ్‌మెంటు

"బ్రహ్మదేవుడు మగాడ్ని ముందు సృష్టించి, ఆ తర్వాతే ఆడదాన్ని సృష్టించాడట. మీకు తెలుసా?" గర్వంగా అన్నాడు పురుషోత్తమరావు.

"ఆ(( తెలుస్తూనే వుంది. ఇంప్రూవ్‌మెంట్ చూస్తూంటే ఆ మాత్రం అర్థం కావడంలేదూ" ఎత్తిపొడుపుగా అంది సీతాలక్ష్మి.

—వి. హేమసుందరి (వరపాపురం)

ఒకటి నా కోసం బద్దలు అయేందుకు సిద్ధంగా ఉందని అనుకోలేకపోయాను.

రెస్టురూం దగ్గర చేరిన ఆడాళ్ళంతా ఏమనుకొన్నారో కానీ, అందరూ గుంపుగా నా సెక్షన్ దగ్గరకు వచ్చారు

రెస్ట్ రూం విశేషాలు చెప్తారనే ఉద్దేశంతో నవ్వుతూ పలకరించాను. నా పలకరింపుకు బదులుగా ఒక వినాదం వినిపించింది. 'మగవారి జులుం నశించాలి' అంటూ

ఉలిక్కిపడ్డాను. ఏముంది ఇందులో జులుం?

లక్ష్మి అంది ఉపోద్ఘాతంగా. "ఆవిడకు నెలలు నిండాయి కదా, లీవు ఎందుకు ఇవ్వలేదు?"

ఆడాళ్ళ ఆవేశం అర్థం అయింది ఆ ఒక్క ప్రశ్నతోనే. నవ్వుకొంటూ జవాబు చెప్పబోయాను.

కానీ వినేంత ఓపిక ఎవరికీలేదని తెలిసిపోయింది. తలో పక్క తలో వ్యాఖ్యను మొదలుపెట్టారు.

"మగాళ్ళకేం తెలుసే, మన బాధలు!"

"తెలియకపోతే కనీసం కనికరం ఉండాలి"

"మెటర్నటీ లీవ్ అంటే వారం రోజుల తర్వాత నుంచి తీసుకోమంటే ఎలా?"

"ఆఫీసులో పని అవటం ఎప్పటికయినా ఉంటుందా, లీవ్ ఇవ్వాలి కానీ"

ఇలా రకరకాల వ్యాఖ్యలు. ఆఖరికి అందరూ కలిసి తీర్మానం చేశారు తప్పు నాదేనని. వసుధ సెలవు అడిగితే నేనివ్వలేదు. ఆ కారణంగానే ఆమె ఆఫీసుకు రావాల్సివచ్చింది. కనుకనే ఆమె ఇక్కడ ఇలా అవస్థల పాలయి కనాల్సి వచ్చింది. ఇదీ అభాండం నా మీద.

ఏం చెయ్యాలి? ఏం చెప్తే వీళ్ళు నా మాట వినగలరు?

వసుధ వీళ్ళకు నిజం చెప్తే తప్ప నాకు ఈ విషయంలో సాయంచేసే దిక్కు ఉండదు. కానీ ఆమె పరిస్థితికి చెప్పగలిగేలా ఉందో లేదో తెలీదు.

ఆడాళ్ళ సంఘం అంతా అప్పుడే ఏకగ్రీవంగా తీర్మానించేశారుట—నన్ను సస్పెండ్ చేయాలని! ఆ విషయం నాకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గారు ఫోన్‌చేసి చెప్పారు.

వెళ్ళాను. జరిగిందంతా చెప్పాను. ఆవిడ సెలవు తీసుకోకపోతే నా తప్పేం ఉందని అడిగాను. డాక్టర్ డేట్ తప్పుగా చెప్తేనా తప్పేం ఉందని అడిగాను. సజ్జాద్ లేక స్టాఫ్ కారు రాకపోతే నా తప్పేం ఉందన్నాను. అసలు ఆవిడ ఆఫీసులో కంటం అప్పై వాడి లీల తప్పితే అందులో నా పాపం ఏమీలేదని చెప్పాను.

ఆఫీసరుగారు అంతా విని "పోనీ ఓ పని చేయండి" అన్నారు సావకాశంగా.

వరదలో ఉన్న వాడిలా ఉంది నా పరిస్థితి. ఏది తప్పో, ఏది ఒప్పో అసలు ఏది ఎందుకు ఎలా జరుగుతుందో కూడా నాకు తెలీటం లేదు. ఆయన ఏది చెప్తే అది చేసేందుకే సిద్దంగా ఉన్నాను. పూచికపుల్లయినా సరే నాకిపుడు అది ప్రాణదానమే అవుతోంది.

జరిగింది ఏదైనాసరే, వసుధగారొచ్చి చెప్తేనేకానీ, ఈ ఆడజనం అంగీకరించేలా లేదు. ఆవిడ వీళ్ళకునచ్చచెప్పేస్థితిలో ఎలాగూ లేదు. కనుక మీరో వారంరోజులపాటు సెలవు


ఇంజనీర్లు, డాక్టర్లు కాదలచుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు సదవకాశం

ఇంజనీరింగ్, యం. బి. బి. యస్ ఇంగ్లీషు, తెలుగు మీడియంలో ప్రవేశ పరీక్షలకు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లచే అత్యున్నతమైనశిక్షణకు ఆంధ్రప్రదేశ్‌లో పేరెన్నికగన్న

**సమతా స్టడీసర్కిల్**

రామ్‌కోటి చౌరాస్తా, హైద్రాబాద్

ఫోను: 46318

లో చేరి విజయాన్ని చేపట్టండి. ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు అయిన తరువాత 3 రోజులకు క్లాసులు ప్రారంభమగును.

కొద్దిసీట్లు మాత్రమే కలవు



**నూతన యవ్వనం పొందండి.**



సెక్సు వ్యాధులను నివారించుటలో ప్రఖ్యాతి గాంచిన సెక్సు వైద్యులు. జీవితసుఖము లేనివారు, నరముల బలహీనత, ధాతు బలహీనత, సర్వవిధముల శక్తిని వృద్ధి చేయుటకు శక్తివంతులుగా, యవ్వన సంతోషములతో ఆనందమనుభవించండి. అనేక విధములుగా సాధారణ చికిత్స వలన ప్రయోజనము లేక విసుగు చెందినవారు సర్వ విధముల సుఖము పూర్తిగా పొందియున్నారు. మీరు నిరుత్సాహముగా చాలాకాలమునుండి బాధపడుతున్నట్లయితే మాతో సంప్రదించండి దీర్ఘ రోగములకు, చర్మ వ్యాధులకు చికిత్స పొందవచ్చును. సెక్సు బలహీనతలకు జయప్రదముగా చికిత్స చేయునని ప్రసిద్ధి పొందియున్న ప్రధాన వైద్యులు ...

**కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు LIMS**

మహంకాళీ వీధి, సికింద్రాబాద్. (మహంకాళీ పోలీస్ స్టేషన్ వెనుక)

సంప్రదించు సమయం: ఉదయం 8 నుండి 12 వరకు

పగలు 3 నుండి 7 వరకు

సలహాఫీజు రు. 8 లు. మందుల చార్జీలు ప్రత్యేకం.

నోట్: ప్రతినెల, 4-5 తేదీలలో విశాఖపట్నం, హోటల్ ఊటి, డాబాగార్డెన్సు ఫోన్: 62493

ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకే

పెట్టి వెళ్ళిపోతే, ఈ దుమారం కొంత తగ్గుతుంది"

ఆ సూచన నాకూ నచ్చింది.

మెటర్నటీలీవు పెట్టాల్సిన వసుధ బదులు నేను నెలరోజులపాటు సెలవుపెట్టాను. అప్పుడపుడు వాయిదా వేసుకొంటూ వచ్చిన పనులెన్నో మిగిలిపోయాయి. వీటన్నిటినీ ఈ సెలవులలోనే పూర్తి చేసుకోవాలనుకొంటూ.

సెలవు కాగితం అందించి బయటకు నడిచాడు ఆ సెక్షన్‌లోంచి.

కాంటీన్‌ముందు వేపచెట్టు నీడన ఇంకా జనం నిలబడే ఉన్నారు.

"మొత్తానికి మేం ఎవ్వరూ చేయలేనిపని చేశావ్ గురూ" అని ఒకరు.

"నెలరోజుల మెటర్నటీలీవ్ పెట్టావుట గదా!" అని ఇంకొకరు.

"పిల్లాడిని చూసుకొనేందుకు ఎవరైన్నా తెప్పుకోగురూ!" అని మరొకరూ.

"ఏమైతేనేం, అందరు ఆడవాళ్ళదృష్టిలోనూ పడ్డావు. ఇక నీదే గిరాకీ!" అనీ....ఎవరిష్టం వచ్చినట్లు వాళ్ళు అంటున్నారు.

బయటకు వచ్చేశాను.

ఇంటికివచ్చి నా భార్యతో చెప్పాను-" "ఆఫీసులో అంతా అలాఅంటున్నారంటే వాళ్లు ఊర్కేనే ఏం అనెయ్యర్లెండి! ఎవరికీ తెలీకుండా ఏదో గ్రంధం నడిపే ఉంటారు మీరు" అంది శ్రీమతి నా మీద ప్రేమా విశ్వాసాలతో.

నేనింకేం అనలేదు.

వారంరోజుల తర్వాత వసుధ ఇంటికి వెళ్ళాను, వెతుక్కొంటూ. "జరిగిందంతా తెలిసిందండీ! కారణం నేనేననీ నాకు తెలుసు. కానీ నాకు తెలీకుండానే జరిగిపోయిందంతాను! ఆ లక్ష్మికి ఒకటే తొందర - ఏం చేస్తోందో ఆమెకే తెలీదు. మొత్తానికి మీకు జరిగింది నష్టం!" అంది వసుధ బాధపడుతూ.

నవ్వాను

"పానీలేమ్మా, నా కూ్కడా చాలా పనులు ఉన్నాయి. ఈ దెబ్బతో అన్ని పనులూ పూర్తి చేసుకోవచ్చు" అన్నాను ఏదోసర్ది చెపూ.

"అసలు ఆ డాకర్లను అనుకోవాలి. ఇంకా వారం ఉందన్నారు కదా అని వచ్చాను! లేక పోతే వచ్చేదాన్నికాదు" అంది వసుధ, తప్పు తనదికాదు, డాక్టర్లదే అన్నట్లుగా.

"వాళ్ళు మాత్రం ఏం చేస్తారమ్మా! ఏదో ఉజ్జాయింపుగా చెప్పగలరు కానీ...." అని అన్నాడు. ఇలా పరస్పరం ఊరడింపుల కార్యక్రమం పూర్తిచేసుకొన్నాం.

చూస్తుండగానే నెలరోజులలో ఇరవై ఆరు రోజుల సెలవు అయిపోయింది. ఇంకో మూడు రోజుల తర్వాత మళ్ళీ ఆఫీసులోపడాలి ఆ జనం మధ్య....

వెళ్ళి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గార్ని కలిసాను. "ఈ సారైనా దయచేసి ఆడాళ్ళులేని సెక్షన్‌చూసి వెయ్యండి" అన్నాను అయన నవ్వేశారు.

ఆయన నవ్వుకు అర్థం ఆ క్షణంలో తెలీలేదు నాకు.

సెలవు పూర్తయిన రోజునవెళ్ళి జాయిన్ అయి, కొత్త సెక్షన్ పోస్టింగ్ ఆర్డర్ తీసుకొన్నాను. ఆ సెక్షన్‌లో ఎవరైనా ఆడవాళ్ళు ఉన్నారా అని అడగబోయి అహం కొంత, డీసెన్సీ కొంతా అడ్డొచ్చి ఊరుకొన్నాను.

ఆ కొత్త సెక్షన్ దగ్గరకువెళ్ళి లోపలికి తొంగిచూశాను. నా భయం పటాపంచాలయింది. ఆ సెక్షన్‌లో అన్ని సీట్లలో అందరూ వున్నారు. అందరూ మగాళ్ళే.

బతికిపోయాను అనుకొన్నాను.

ఆ సెక్షన్‌లో ఆడవాళ్ళు ఉండకూడదని, ఉన్నా, వాళ్ళకుపెళ్ళి కాకుండా ఉండాలని, అథవా పెళ్ళయినా వాళ్లు గర్భవతులు కాకుండా ఉండాలని, గర్భవతులు అయినా నెలలుమాత్రం నిండి ఉండకూడదని నేను వేయి దేవుళ్ళకు చేసుకొన్న ప్రార్థనలను వాళ్ళంతా విన్నారా అనిపించింది.

కొత్త సెక్షన్‌లో అందరికీ నేను టీ తెప్పించి ఇచ్చాను. కులాసా కబుర్లతో టీ పూర్తిచేశాం. ఖాళీకప్పును అటెండర్ ఎత్తుతోంటే....

"నమస్కారం సార్!" అన్న మాట వినపడింది. తలెత్తిచూశాను.

"నన్నీ సెక్షన్‌లోకి కొత్తగా పోస్టుచేశారండీ, సర్వేశ్వరరావుగారి ప్లేస్‌లోకి! ఆయనను కోడ్స్ సెక్షన్‌వేశారు. ఇదిగో పోస్టింగ్ ఆర్డర్!" అంటూ ఒకావిడ పోస్టింగ్ ఆర్డర్ అదించింది.

ఆ కాగితం అందుకొన్నాను. తలెత్తి ఒక్కసారి ఆవిడను చూశాను. ఆవిడ గర్భిణి! డాక్టర్లు చెప్పనక్కర్లేదు, నేనే చెప్పగలను. ఆవిడ నేడో రేపో ప్రసవించి తీరుతుంది!!

నాకు కళ్ళు తిరిగిపోయాయి!! ❋



## శ్రీకృష్ణ జన్మస్థానం

"ఏడు కొండలూ! ఇదేం బుద్ధయ్యా! చూస్తే మహాభక్తుడిలా కనిపిస్తున్నావ్. ఈ దొంగతనం ఎందుకు చేశావ్?" అడిగాడు లాయర్ రంగనాథ్

"అన్ని పుణ్యక్షేత్రాలూ తిరిగాను. కానీ శ్రీకృష్ణ జన్మస్థానం చూళ్ళేదు... అందుకని......." తడుముకోకుండా జవాబిచ్చాడు ఏడుకొండలు.

—నాగభూషణ్ (విశాఖపట్నం)

రెస్ట్ — ఎవిఎమ్

